క్లుప్తంగా

మండల స్థాయి వ్యాసరచన పోటీలు

మిర్యాలగూడ : శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాలు, భోగ్ బండార్ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు సేవాలాల్ జీవిత చరిత్ర అంశాలపై మండల స్థాయిలో వ్యాసరచన, వకృత్వ, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాలాజీనాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ నర్సిరెడ్డి, కృష్ణకాంత్‌నాయక్, సైకిలాబ్‌నాయక్, రాంసింగ్‌నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

బడిబయట పిల్లల గుర్తింపు

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని బి.అన్నారం ఐసీడీఎస్ సెక్టార్ పరిధిలో కొత్తూరు గ్రామ సమీపంలో ఉన్న ఇటుక బట్టీల వద్ద బడీఈడు పిల్లలు ఉన్నారన్న సమాచారం అందుకున్న అర్బన్ సీడీపీఓ మమత ఇటుక బట్టి వద్దకు వెళ్లారు. అనంతరం బట్టి వద్ద ఏడుగురు పిల్లలను గుర్తించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం పిల్లల పేర్లు అంగన్‌వాడీ కేంద్రంలో నమోదు చేయించారు. ఈ సందర్భంగా మమత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుశీల, బ్లాక్ కోఆర్డిరుటర్ కవిత, అంగన్‌వాడీ టీచర్ శారద ఉన్నార

కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

గుర్రంపోడు : పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ కస్తూరి ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని పిట్టలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బాగం హిమజ అన్నారు. శుక్రవారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించిన సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అనంతరం పోచంపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.

కూలీల కుటుంబాలను ఆదుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మహిళా కూలీలు మృతి చెందారని, ఆ కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియాను తక్షణమే చెల్లించాలన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌ను నియమించాలి

మిర్యాలగూడ : కేసీఆర్ జన్మదినం రోజు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుకు ఎస్సీ నాయకుల నుంచి నిరసన సెగ తగిలింది. శుక్రవారం మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించగా 16నెలలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు చైర్మన్ స్థానాన్ని భర్తీ చేయకుండా వివక్ష చూపుతున్నారని పలువురు ఎస్సీ నాయకులు ఎమ్మెల్యే భాస్కర్‌రావును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిలదీశారు. అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని త్వరలోనే మార్కెట్ చైర్మన్ పదవి నియామకాన్ని చేపడుతామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

నాగార్జునసాగర్ : బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగితే కఠిన చర్యలు తీసుకుంటామని నాగార్జునసాగర్ విజయపురి నార్త్ ఎస్‌ఐ రాంబాబు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడిపే వారిపై పలు డ్రంక్అండ్‌డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వారు దొరకగానే కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ చేస్తామని వారిపట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామని హెచ్చరించారు.

ప్రజలకు ఒరిగిందేమీ లేదు

డిండి : గడిచిన తొమ్మిదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమీ లేదని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రజాగోస-బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా శక్తి కేంద్ర భూత్140,141,142,142లలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటి.కృష్ణ, మండలాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ రాధిక, రాఘవేంద్ర, జైపాల్, రమేష్, సైదా, అంజి పాల్గొన్నారు.

ఇంటర్న్‌షిప్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ అర్బన్ : ఆరోగ్యమిత్ర ఇంటర్న్‌షిప్ ఓరియెంటేషన్ ప్రోగ్రాంను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కేఎన్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భిక్షమయ్య అన్నారు. శుక్రవారం ఆరోగ్యమిత్ర సంస్థతో డిగ్రీ కళాశాల పరస్పర ఒప్పందం చేసుకోవడంతో పాటు అవగాహన ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యమిత్ర సిఈఓ బి.నరేష్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నర్సింగ్ కోటయ్య, నరేందర్‌రెడ్డి, ఐక్యూసీ కో ఆర్డినేటర్ రాంరెడ్డి, సునంద, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

దేశానికి స్ఫూర్తి ప్రదాత సీఎం కేసీఆర్



దేవరకొండ : ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు కేక్ తినిపిస్తున్న సురేష్



మిర్యాలగూడ : కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు



హాలియాలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే భగత్

మిర్యాలగూడ : దశాబ్దాల నుంచి వెనుకబాటుకు గురైన తెలంగాణను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్ దేశానికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర అగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి కేక్‌ను కట్ చేసి అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

వేములపల్లిలో..
సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. సీఎం కేసీఆర్, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థల జన్మదినం సందర్భంగాకేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. అనంతరం కట్ట యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ఏర్పాటు లచేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మవెంకటయ్య, సర్పంచ్ పద్మసుధాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కట్టా మట్టమ్మ, నాయకులు పాల్గన్నారు.

దేవరకొండ : ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వానికి దేశ వ్యాప్తంగా మద్దతు లభిస్తుందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహ, ఎంపీపీ జాన్‌యాదవ్, జెడ్పీటీసీ అరుణసురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ సుభాష్‌గౌడ్, కృష్ణయ్య, నాయకులు ఉన్నారు.

అడవిదేవులపల్లి : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేసీఆర్ జన్మదిన వేడుకల కేక్‌ను ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్ కట్ చేసి పంపిణీ చేశారు. అదే విధంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే తనయుడు, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ జన్మదిన వేడుకలను ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంగమ్మ, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని నవోదయ సైనిక్ స్కూల్‌లో, బాపూజీనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ జన్మదిన వేడుకలను టీఆర్‌ఎస్, టీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్‌వీ నాయకుడు మహేశ్ నాయుడు, ఎండీ షోయబ్, రుకిష్‌నాయుడు, ఎండీ ఇంతియాజ్, హరికృష్ణ, శ్రీకాంత్, పరమేష్, సైదులు, వంశీ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..
స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ భార్గవ్ మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మగ్దుంపాష, మున్సిపల్ డీఈ సాయిలక్ష్మి, ఆర్‌ఓ కళ్యాణి, జూనియర్ అసిస్టెంట్ హసీంబాబా, కౌన్సిలర్ ఉదయ్ భాస్కర్, పర్యావరణ పరిరక్షణ ఇంజనీరు శ్వేతారెడ్డి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ వెంకటరమణ, ఆజ్మీర కిరణ్, దయాకర్‌రెడ్డి, మురళి, కృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హాలియా : పేదల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెడుతూ పేదల పక్షపాతిగా సీఎం కేసీఆర్ నిలిచారని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్ పార్టీ నేతలతో కలిసి ఎమ్మెల్యే భగత్ కేక్ కట్ చేసి పలువురి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో చేసుకుని, నిండూ నూరేళ్ళు ఆయురారోగ్యాలతో కలకాలం జీవించి రాష్ట్ర ప్రజల సంక్షేమానికి అనేక పథకాలను అమల్లోకి తేవాలని వారు ఆకాంక్షించారు.

పెద్దవూర : ముఖ్యమంత్ర కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చెన్ను అనురాధాసుందర్‌రెడ్డి ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం కేక్ కట్‌చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య, నడ్డి సత్యం, శ్రీను నాయక్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

గుర్రంపోడు : బీఆర్‌ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు మండలకేంద్రంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో బీఆర్‌ఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ రామేశ్వరీ ధనుంజయ, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు చెన్నారెడ్డి, చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యక్షుడు రవి పాల్గొన్నారు.



నాగార్జునసాగర్ : కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి కౌన్సిలర్లు ఆస్పత్రి డాక్టర్లు



మిర్యాలగూడ మున్సిపాలిటీలో మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్

తిరుమలగిరి(నాగార్జునసాగర్): సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని టీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకను మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, బహునూతుల నరేందర్, జానయ్య, మహిళ అధ్యక్షురాలు ధనలక్ష్మీ పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకోని నాగార్జునసాగర్‌లోని కమలానెహ్రూ ఆస్పత్రిలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి శుక్రవారం కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆస్పత్రి డాక్టర్లు కోటిరెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ డాక్టర్ భానుప్రసాద్, తిరుమలగిరి ఎంపీపీ భగవాన్‌నాయక్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్, నందికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్లు రమేశ్‌జీ, రామకృష్ణ, మంగ్తానాయక్, ఆదాసునాగరాణి పాల్గొన్నారు.

బుద్ధవనంలో కేసీఆర్ జన్మదినం
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకోని నాగార్జునసాగర్‌లోని బుద్ధవనంలో మహాస్థూపం ఎదుట ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటుతోనే బుద్ధవనం అభివృద్ధి చెందిందని దీంతో తమకు ఇక్కడ ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు.

చింతపల్లి : మండల కేంద్రంతో పాటు మాల్ వెంకటేశ్వరనగర్‌లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, నట్వ గిరిధర్, మాస భాస్కర్, పులిరాజు, ఎల్లంకి అశోక్, విద్యాసాగర్‌రావు, ఆంజనేయులు, రవి పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, వైస్ చైర్మన్ శ్రీను, సర్పంచ్‌లు సైదమ్మశ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, శివాజీనాయక్, లచ్చిరెడ్డి, మనిపాల్‌రెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : సీఎం కేసిఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం బీ ఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చౌరస్తా వద్ద ఎమ్మెల్యే రవీంద్రకుమార్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షుడు లింగారెడ్డి, నాయకులు యుగేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, దస్రూనాయక్, సురేష్, సాయి, వెంకటేశ్వర్లు, జనార్ధన్, సత్యనారాయణ, వెంకటేష్, సిద్దు, బాలు, వెంకటేష్, గోవింద్, వెంకటయ్య పాల్గొన్నారు.

చందంపేట : చందంపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ మండల పార్టీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మల్లారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శంకర్‌నాయక్, గోసుల అనంతగిరి, గోవిందుయాదవ్, శ్రీనివాస్‌గౌడ్, మోహన్‌కృష్ణ, శివ, శ్యామల్‌రావు, మున్నయ్య, రామకృష్ణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.



గుర్రంపోడులో కేక్ కట్ చేస్తున్న జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు



బుద్ధవనంలోని మహాస్థూపం ఎదుట కేక్‌కట్ చేస్తున్న ఉద్యోగులు



పెద్దవూరలో మొక్క నాటుతున్న ఎంపీపీ అనురాధసుందర్‌రెడ్డి



వేములపల్లిలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

వినియోగదారులతో స్నేహపూర్వకంగా మెలగాలి

కొండమల్లేపల్లి : క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్ వినియోగదారులతో స్నేహపూర్వకంగా మెలగాలని సీజీఆర్‌ఎఫ్ చైర్‌పర్సన్ కె.దిలీప్‌కుమార్ సూచించారు. శుక్రవారం స్థానిక డీఈ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని 30 మంది డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్దదారులు తమకు అధికంగా విద్యుత్ బిల్లులు వస్తున్నాయంటూ అధికారులు దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సీజీఎం నాగేశ్వర్‌రావు, డీఈ శ్రీనివాస్, ఏడి సైదులు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

హాలియా : యువకులు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా సీకే యూత్ ఆధ్వర్యంలో పట్టణంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను అనుముల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తంతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో , బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు లింగారెడ్డి, రంజిత్ యాదవ్, సొసైటీ చైర్మన్ కేవీ రామారావు, తిరుమలగిరి మండల జెడ్పీటీసీ సూర్య బాష్య నాయక్, అనుముల, తిరుమలగిరి, ఎంపీపీలు సుమతిపురుషోత్తం, భగవాన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలికవసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని జిల్లా పరిషత్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్, పెద్ద అడిశర్లపల్లి జెడ్పీటీసీ అలుగుబెల్లి శోభారాణి అన్నారు. శుక్రవారం మండలంలోని వద్దిపట్ల, పడమటితండా గ్రామాల్లో ఎన్‌ఆర్‌జీఎస్ కింద మంజూరైన రూ.20 లక్షల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మంగ్తిసీతారాంనాయక్, ఏవీరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య, బ్లాక్ నాయకులు బోడ్యానాయక్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అక్రమ పట్టా రద్దు చేయాలి

గుర్రంపోడు : మృతుడి కుటుంబ సభ్యుల ప్రమేయం లేకుండా నేరుగా మనుమరాలి పేరున రెవెన్యూ అధికారులు చేసిన అక్రమ పట్టాను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. కొత్తలాపురం గ్రామానికి చెందిన కంసాని నర్సింహ్మారెడ్డి మృతిచెందగా అతడి పేరున ఉన్న భూమిని మృతుడి భార్య పేరున మార్చాల్సి ఉండగా భార్యకు తెలియకుండా మనుమరాలి పేరున రెవెన్యూ అధికారుల ప్రమేయంతో అక్రమ పట్టా జరిగిందని వారు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు.

రేపటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

మిర్యాలగూడ : ఈనెల 19 నుంచి 23వ తేదీ వరకు డబుల్ బెడ్ రూం ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆర్డీఓ చెన్నయ్య అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 48 వార్డుల్లో వార్డుల వారీగా దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. ఆయా వార్డుల్లోని మున్సిపల్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్ల ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఎప్పిటికప్పుడు కార్యాలయంలో సమర్పించాలని ఆయన సిబ్బందికి సూచించారు.

పేదల అభ్యున్నతి కాంగ్రెస్‌తోనే సాధ్యం

హాలియా : పేదల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర యువ నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రకు మద్దతుగా శుక్రవారం హాలియా మున్సిపాలిటీలోని ఆరో వార్డులో నిర్వహించిన ఇంటింటా కాంగ్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆరో వార్డు కౌన్సిలర్ గౌనీ సుధారాణి రాజారమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ గౌడ్, మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పాండునాయక్, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌యాదవ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్‌రెడ్డి, ఓబీసీ అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



జోడో యాత్రలో పాల్గొన్న జైవీర్‌రెడ్డి

20నుంచి క్రికెట్ టోర్నమెంట్

డిండి : నాగర్‌కర్నూల్ జిల్లా జేపీనగర్ సమీపంలో (హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లే హైవేరోడ్డు) తెలంగాణ ప్రీమియర్ లీగ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మార్చి 20న నిర్వహించనున్నట్లు టీపీఎల్ గౌరవ అధ్యక్షుడు డి. సురేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఇప్పటికే ప్రారంభమైన టోర్నమెంట్ రిజిస్ట్రేషన్ మార్చి 10వ తేదీ వరకు గడువు, ఉందని ఎంట్రీ ఫీజు రూ.1999 ఉంటుందని పేర్కొన్నారు. ఈ టోర్నీలో మొదటి విజేతగా నిలిచిన జట్టుకు రూ.లక్ష, రెండో విజేతకు రూ.10వేలు బహుమతిగా అందజేయనున్నట్లు తెలిపారు. మిగతా వివరాలకు 70777 79640 ఫోన్ నంబర్ సంప్రదించాలన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో వి.సైదులు, ఆర్.రవితేజ, డి.వినోద్, వి.మహేష్, హరీష్, నవీన్, ప్రసాద్ ఉన్నారు.

హోరాహోరీగా జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు



తలపడుతున్న ఢిల్లీ, తెలంగాణ జట్లు

పెద్దవూర : దున్న ఇద్దాస్ జయంతి ఆరాధన మహోత్సవం సందర్భంగా మండలంలోని చింతపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు నాలుగో రోజు శుక్రవారం హోరాహోరీగా సాగాయి. ఈ కబడ్డీ పోటీలు వీక్షించడానికి జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున్న క్రీడాభిమానులు తరలివచ్చారు. తెలంగాణ, ఢిల్లీ జట్లు తలపడుతున్న సమయంలో తెలంగాణకు మద్దతుగా ప్రేక్షకులు ఈలలు, కేరింతలతో తెలంగాణ జట్టును ఉత్సాహపర్చారు. ఈ పోటీల్లో పశ్చిమ బెంగాల్‌పై జమ్మూ జట్టు 24పాయింట్లు, కర్ణాటకపై హర్యాణా43 పాయింట్లు , తెలంగాణపై ఢిల్లీ 20 పాయింట్లు, కేరళపై ఆంధ్రా మిషన్ జట్టు 30 పాయింట్లతో విజయం సాధించాయి. ఈ పోటీలను వీక్షించడానికి సినీ హీరో అల్లు అర్జున మామ, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన గురవయ్యలు పాల్గొన్నారు.

ఏప్రిల్ 14 నాటికి అంబేద్కర్ భవనం పూర్తిచేయాలి

దేవరకొండ : పట్టణ శివారులో నిర్మిస్తున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవనాన్ని ఏప్రిల్ 14నాటికి పూర్తిచేయాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. రూ.కోటితో అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని భవన ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయనున్నట్లు పేర్కొన్నారు.



భవన నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ఆయన వెంట జెడ్పీటీసీ అరుణసురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ సుభాష్‌గౌడ్, ఏఈ శంకర్ ఉన్నారు.

క్షతగాత్రులకు ఎమ్మెల్సీ పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని తిమ్మయ్యపాలెం గ్రామానికి చెందిన నాగు మోతీ, ముత్యాలీ, అనితతో పాటు మరికొందరు బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వెళ్లి అక్కడ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈనెల 14న తిమ్మయ్యపాలెం గ్రామంలో మారెమ్మతల్లి పండుగకు స్వగ్రామానికి వచ్చి శుక్రవారం మరలా హైదరాబాద్‌కు తిరుగు పయనమయ్యారు. నెల్లికల్లు అడ్డరోడు సమీపంలోకి రాగానే వీరు ప్రయాణిస్తున్న ఆటో టైరు పలిగిపోవడంతో ఆటో ఒక్కసారిగా బోల్తా కొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న నాగు, మోతీ, ముత్యాలీ, అనితతో పాటు మరి కొందరు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని హుటాహుటిన 108వాహనంలో నాగార్జునసాగర్ కమలా నెహ్రూ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి కమలా నెహ్రూ ఆస్పత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లకు సూచించారు. ఆయన వెంట తిరుమలగిరి ఎంపీపీ భగవాన్ నాయక్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మన్నెం రంజిత్ యాదవ్, నాయకులు ఉన్నారు.

పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం



అడవిదేవులపల్లి : మొల్కచర్ల పభుత్వ పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు



హాలియా : శ్రీనాథపురం ప్రాథమిక పాఠశాలలో..

హాలియా : అనుముల మండలంలోని శ్రీనాథపురం ప్రాథమిక పాఠశాల్లో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, వివిధ శాఖల అధికారులుగా వ్యవహరించారు. అనంతరం విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిబాల బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కమల, విద్యా కమిటీ చైర్మన్ కోటేష్ ఉన్నారు.

డిండి : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేసిన తీరు పలువురిని ఎంతగానో ఆకట్టుకుంది. విద్యాబోధనలో ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపధ్యాయుడు సత్యనారాయణ, ఎస్‌ఎంసీ చెర్మన్ తిర్పతయ్య, ఉపధ్యాయులు పరంగి, రామారావు, భద్రావతి, హేమలత, సారిక, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపోడు : మండలంలోని పిట్టలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. కలెక్టర్‌గా అనిల్, ఆర్‌జేడీగా పావని, డీఈఓగా నవ్య, ఎంఈఓగా ధనలక్ష్మి, హెచ్‌ఎంగా రూతు, ఎంపీడీఓగా నిహారిక తదితర పాత్రలు పోషించి విద్యార్థులు రాణించారు. ప్రతిభ చూపిన వారికి పాఠశాల హెచ్‌ఎం భాగం హిమజ బహుమతులు అందజేశారు. పోచంపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో, నడికూడ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాలు నిర్వహించారు.

అడవిదేవులపల్లి : మండలంలోని ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, సర్పంచ్ పేరుమాల శ్రీనివాస్‌లు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రాంనాయక్, మాజీ సర్పంచ్‌లు శ్రీను, గురువయ్య, జిలకర కుంటతండా సర్పంచ్ పకిరానాయక్, ఉపాధ్యాయులు గోపి, రమాదేవి, విజయలక్ష్మి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



గుర్రంపోడు : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ న్యూకిడ్స్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ప్రధానోపాధ్యాయులుగా మహేంద్రకిరణ్, పాఠశాల వ్యవహర్తగా లక్ష్మీనరసింహా, కలెక్టర్‌గా ఆరిఫా, డీఈఓగా జ్ఞానేశ్వరి, ఎంఈఓగా సోనియా, మున్సిపల్ చైర్మన్‌గా వినోద్‌కుమార్‌లు వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేసింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నరసింహ, హెచ్‌ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు రజియా, ఉష, మంగాదేవి, హుస్సేనీ, నాగమణి, వసంత, మల్లికా, హారిక, విజయ్, ఈదయ్య, పుష్ప పాల్గొన్నారు.